## కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్ టౌన్,అక్టోబర్18: తెలంగాణ అభివృద్ధి ప్రదాత సీఎం కేసీఆర్ చూపిన బాటలో నడుస్తూ కులమనే పదాన్ని మరచిపోయానని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మక్తల్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డా. ఆంజనేయగౌడ్‌తో కలిసి తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పార్టీ విజయంకోసం సైనికుడిలా పనిచేసి కేసీఆర్‌ని మూడవసారి ముఖ్యమంత్రిని చేయాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. సీఎంకేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను గడప గడపకు తెలిసేలా ముందుకు సాగాలని సూచించారు. సంబండవర్గాల అభివృద్ధే ధ్యేయంగా, మక్తల్ నియోజకవర్గ ప్రజలే తనకుటుంబ సభ్యులుగా భావించి మీలోఒకడిగా ఉన్నానన్నారు. వచ్చేనెలలో జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించే విధంగా అందరం కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల శంఖారావంలో భాగంగా నవంబర్ 6న జరిగే సీఎం సభను విజయవంతం చేయాలని నియోజకవర్గ ప్రజలకు సూచించారు.

**భారీ మెజార్టీ ఖాయం..**

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయగౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గమే ఇంటిగా భావించి, సకల జనులతో సాని హిత్యంగా మెలిగే ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించడం ఖాయమ న్నారు. సీఎం కేసీఆర్ పాలనలో పది సంవత్సరల్లో తెలం గాణరాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెంది దేశానికే తల మానికంగా మారిందన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ లో మానవీయ కోణంలో సీఎం కేసీఆర్ 450కి పైగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందిం చారన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వంపై కాంగ్రెస్, బీజేపీ నోరు పాడేసుకోవడం చేతగానితనానికి నిదర్శమన్నారు. కాంగ్రెస్ పార్టీ నమ్మినోన్ని మింగేస్తుం దని, బీజేపీ అల్లర్లు సృష్టించడం తప్ప అభివృద్ధి చేసింది శూన్యమని అన్నారు. చిట్టెం గెలుపును సీఎం కేసీఆర్‌కు బహుమతిగా అందించి, కేసీఆర్ హైట్రిక్ పాలనలో మక్తల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో దూసుకెళుతుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కొత్త శ్రీని వాస్ గుప్తా, కౌన్సిలర్లు మొగులప్ప, రాములు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అమ రేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసి నరేం దర్, నాయకులు కావలి శ్రీహరి, అన్వర్ హుస్సేన్, విష్ణువర్దన్‌రెడ్డి, చిన్న హన్మంతు, హన్మంతు శాలం, శంషొద్దీన్, మహిళా అధ్య క్షురాలు రాధిక, మైమూద్, నర్సిం హరెడ్డి, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం

- కార్యకర్తల సమావేశంలో పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

గండీడ్/మహ్మదాబాద్, అక్టోబర్ 18 : అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా సీఎం కేసీఆర్ నిలిపారని, ముచ్చటగా మూడో సారి బీఆర్ఎస్ గెలుపు ఖాయమని పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మహ్మదా బాద్ మండలం నంచర్ల గేట్‌లో ఉమ్మడి గండీడ్ మండలాల బీఆర్ఎస్ అధ్యక్షుడు పెంట్యా నాయక్, భిక్షపతి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహిం చారు. కాంగ్రెస్, బీజేపీల నుంచి భారీగా ఎమ్మెల్యే సమ క్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరిగి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశామని, మరో సారిఅవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈసారి గెలిపిస్తే గండీడ్, మహ్మదా బాద్‌మండలాలను వికారాబాద్ జిల్లాలో కలిపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పాల మూరు-రంగా రెడ్డి ద్వారా నియోజకవర్గంలోని ప్రతిఎకరాకు సాగునీరు అందిస్తామ న్నారు. బీఆర్ఎస్‌కు ఉమ్మడి గండీడ్ మండలం గుండెకా యలాం టిదని. గత ఎన్నికల్లో భారీ మెజార్టీ ఇచ్చార న్నారు. చేసిన అభివృద్ధిని చూసి మరో సారిఆదరిం చాలని కోరారు. సమా వేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు కొప్పుల అనీల్‌రెడ్డి., జెడ్పీటీసీ శ్రీని వాస్‌రెడ్డి, పీఏసీసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్యా గౌడ్, గండీడ్ రైతుబంధు సమితి మండలా ధ్యక్షుడు గోపాల్, కోఅప్షన్ సభ్యుడు సలీం, పీఏసీసీఎస్ డైరెక్టర్లు రవీం దర్‌రెడ్డి, రాంరెడ్డి, వెంకటయ్యా, అశో క్‌గౌడ్, సర్పంచులు వెంక టేశంరెడ్డి, గీతా బాయిపాండు, చంద్రకళ, అంజిలయ్యా, కిర ణ్‌కుమార్‌రెడ్డి, రాఘువేం దర్, శ్రీని వాస్, వెంకటయ్యా, గోపాల్, బాలాజీ, రవీం దర్, నీలేశ్‌నాయక్, ఎంపీటీసీల ఫోరం మండలా ధ్యక్షుడు వెంకటేశ్ పాల్గొన్నారు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

- అన్నివర్గాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి
- ఎక్సైజ్, క్రీడాశాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- బీఆర్ఎస్‌లో చేరిన 300 మంది నాయకులు



వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూ బ్‌న గర్ అర్బన్, అక్టోబర్ 18 : అభివృద్ధి, సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివా స్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రానికి చెందిన మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాగరి వెంక టస్వామితో పాటు జిల్లా అధికార ప్రతినిధి గుడ్ల రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి హరేందర్, నాయకలు పవ న్‌కుమార్, మహేశ్, సూర్యరాజు, కిరణ్, కృష్ణ, లక్ష్మి, వెంక టలక్ష్మి, వెంకటయ్య, సంజీవ్, లక్ష్మయ్య, గోపాల్, శివ, వెంక టలక్ష్మితో పాటు 100మంది మంత్రి శ్రీనివా స్‌గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి ఆధ్వర్యంలో మహబూ బ్‌న గర్‌లో జరు గుతున్న అభివృద్ధిని చూసి అధికార పార్టీలో చేరినట్లు తెలిపారు. అదేవిధంగా బండ్ల గేరికి చెందిన బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ కుర్వ రమేశ్‌తో పాటు50మంది, హన్వాడ మండలం ముని మోక్షం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు 150మంది బీఆర్ఏస్‌లో చేరారు. మహబూ బ్‌న గర్‌ను ఊహించని విధంగా అన్నిరం గాల్లో అభివృద్ధి చేసిన మంత్రి శ్రీని వాస్‌గౌడ్‌ను లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు.

**బీఆర్ఎస్ హయాంలోనే ఆలయాల అభివృద్ధి..**

పాల మూరు, అక్టోబర్ 18 : బీఆర్ఎస్ హయాంలోనే ఆలయాలను అన్నివిధాలుగా అభివృద్ధి చేసినట్లు పర్యా టక శాఖ మంత్రి శ్రీని వాస్‌గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని వాసవీ కన్యకా పర మేశ్వరి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు మంత్రికి శేషవ స్త్రంతో ఆశీర్వదిం చారు. కార్య క్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్వర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు వేణుగోపాల్, ప్రమోద్‌కుమార్, నాగరాజు, రాఘువేం దర్, అర్చకుడు రాఘువేం దర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉండాలి

- ఓటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేయాలి
- దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక సదుపాయాలు
- సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా
- సీ-విజిల్ యాప్‌పై అవగాహన కల్పించాలి
- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్
- ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సమావేశం



మాట్లాడుతున్న రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్

మహబూ బ్‌న గర్, అక్టోబర్ 18 : అసెంబ్లీ ఎన్నికల నేప థ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండి ఎటువంటి సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకో వాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికా స్‌రాజ్ అన్నారు. బుధవారం ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో అడిషనల్ డీజీ సంజయ్‌కుమార్ జైన్‌తో కలిసి సమీక్షిం చారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. సీ-విజిల్‌తో పాటు జిల్లా ఎన్నికల అధికారుల కార్యాల యాల్లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల మానిటరింగ్ సెల్‌కు సంబం ధించిన సమా చారాలపై విస్తృత ప్రచారం నిర్వహిం చాలన్నారు. సీ-విజిల్ యాప్‌పై అన్ని గ్రామాల్లో పోస్టర్లను ఏర్పాటు చేసి ప్రజలం దరికీ తెలిసేలా అవగా హన కల్పిం చాల న్నారు. రాజకీయ పార్టీలు, ప్రతిని ధుల నుంచి వచ్చే ఫిర్యా దులపై కలెక్టర్లు, ఎస్పీలు ప్రత్యేక దృష్టి సారిం చాలని ఆదేశిం చారు. ఓటు హక్కు ప్రాధాన్యత అంశాలపై ప్రజలకు సమా చారం అందించేలా చూడాల న్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం అరికట్టేందుకు ఎఫ్ఎస్‌టీ కదలికలు ముఖ్యమ న్నారు. జిల్లా ఎన్నికల అధికారుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నుంచి ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ బృందాల కెమెరాలకు అనుసం ధానం చేయాలని చెప్పారు. ఈవీఎంల ర్యాండమైజేషన్, భద్రతపై ప్రత్యేక దృష్టి సారిం చాలని, సువిధ యాప్ ద్వారా అన్ని అనుమతులు ఒకేచోట ఇవ్వాలని సూచిం చారు. ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాల న్నారు. మోడల పోలింగ్ కేంద్రాలను స్థానిక సంస్కృతి, సాంప్ర దాయాలు ప్రతిబిం బించేలా తీర్చి దిద్దాలని సూచిం చారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని గ్రామల నుంచి పటిష్టమైన సమా చార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో అవసరమైన సిబ్బం దిని నియమిం చుకోవాలని, ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ల విషయంలో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. నియో జకవర్గాల్లో శాంతి భద్రతల పరిస్థితి, పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పన, మహిళా పోలింగ్ కేంద్రాలు, పీడబ్ల్యూడీ పోలింగ్ కేంద్రాలు, ఈవీఎంల ర్యాండమైజేషన్, ఎన్నికల సిబ్బందికి శిక్షణ, ఎన్నికల సందర్భంగా ఉత్పన్నమయ్యే శాంతి భద్రతల సమస్యలు ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షించారు.

**క్షుణ్ణంగా పరిశీలించాలి..**

మహబూ బ్‌గర్ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళా శాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికా స్‌రాజ్ తనిఖీ చేశారు. ఈ మేరకు పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, క్యూలైన్లు, బారికేడింగ్, వాహనాల పార్కింగ్, పోలింగ్ కేంద్రంలోని వచ్చేందుకు, వెళ్లేందుకు గేట్లు తదితర అంశాలను

**అన్ని ఏర్పాట్లు చేశాం : కలెక్టర్ రవినాయక్**

మహబూ బ్‌న గర్ జిల్లాలోని మూడు నియో జకవర్గాల అసెంబ్లీ ఎన్నికలకు సంబం ధించి అవసరమైన చర్యలు పక్కాగా తీసుకున్నట్లు కలెక్టర్ జి.రవినాయక్ పవర్ పాయింట్ ప్రజెన్‌టేషన్ ద్వారా వివ రించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో అసవరమైన సదుపా యాలు కల్పనతోపాటు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు వివ రించారు. కార్యక్రమంలో జోగుళాంబ గద్వాల కలెక్టర్ వల్లూరు క్రాంతి, వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, నారా యణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష, నాగర్‌కర్నూల్ కలెక్టర్ ఉదయ్‌కుమార్, మహబూ బ్‌గర్ ఎస్పీ హర్షవర్ధన్, గద్వాల ఎస్పీ రితిరాజ్, నారా యణపేట ఎస్పీ యోగేశ్‌వర్ధన్, వనపర్తి ఎస్పీ రక్షితా మూర్తి, నాగర్‌కర్నూల్ ఎస్పీ వైభవ్‌తో పాటు జోగులాంబ డీఐజీ ఎల్ఎస్ చౌహన్, మక్తల్ రిటర్నింగ్ అధికారి మయాంక్ మిట్టల్, కొల్లాపూర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కుమార్‌దీపక్, గద్వాల రిటర్నింగ్ అధికారి, అపూర్వ చౌహన్ తదితరులు పాల్గొన్నారు.